క్లుప్తంగా

ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

నాగారం : అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్లను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ ఐలయ్య తెలిపారు. ఆదివారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. పేరబోయినగూడెం సమీపంలోని బిక్కేరు వాగు నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న రెండు ట్రాక్టర్లను గ్రామ శివారులో పట్టుకొని సీజ్‌చేసి కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. అనుమతులు లేకుండా ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆయనతో పాటు ఏఎస్‌ఐ వెంకట్రాములు, పోలీసు సిబ్బంది తదితరులు ఉన్నారు.

సుఖసంతోషాలతో ఉండాలి



పటేల్ రమేష్‌రెడ్డిని సన్మానిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

సూర్యాపేట రూరల్ : గ్రామ దేవతల ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్‌రెడ్డి అన్నారు. ఆదివారం టేకుమట్ల గ్రామంలో నిర్వహించిన శ్రీముత్యాలమ్మ దేవత విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేవాలయంను సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. అంతకు ముందు దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో పటేల్ రమేష్‌రెడ్డికి ఘన సత్కారం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు గట్టు శ్రీనివాస్, డాక్టర్ రామ్మూర్తి యాదవ్, ఆలయ కమిటీ ముఖ్యులు తెడ్ల అశోక్, నాయకులు ఫారుక్, పిల్లల రమేష్‌నాయుడు, మచ్చ లింగయ్య, బొడ్డు నరేష్, నవీన్, గోపి, జానకిరాములు, లింగయ్య, దాసరి శ్రీను, వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

పిచ్చికుక్క దాడిలో గాయాలు

మద్దిరాల : పోలుమల్ల గ్రామ శివారులోని ఎర్రపహాడ్ ఎక్స్‌రోడ్డు సమీపంలో 365 జాతీయ రహదారిపై శనివారం రాత్రి ఇద్దరు వ్యక్తులపై పిచ్చి కుక్క దాడి చేసి కరిచింది. ఆదివారం బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. పోలుమల్ల గ్రామానికి చెందిన కేతిరి ఉప్పలయ్య, చామకూరి మల్లయ్యలు శనివారం రాత్రి వ్యవసాయ పనులను ముగించుకొని ఇంటికి వెళ్తున్నారు. ఈ క్రమంలో పోలుమల్ల శివారులోని ఎర్రపహాడ్ ఎక్స్‌రోడ్డు సమీపంలో 365 జాతీయ రహదారిపై వారిపై పిచ్చికుక్క దాడి చేసి గాయపరిచింది.

స్నేహితుడికి ఆర్థికసాయం



స్నేహితుడి భార్య వసంత చిత్రపటానికి నివాళులర్పిస్తున్న తోటి స్నేహితులు

అర్వపల్లి : అర్వపల్లిలోని విజ్ఞాన్ పబ్లిక్ స్కూల్‌కు చెందిన 1998–1999 పదో తరగతి బ్యాచ్ విద్యార్థి వంపు లక్ష్మయ్య భార్య వసంత ఇటీవల మృతిచెందింది. అయితే స్నేహితుడి భార్య అకాల మరణం చెందడంతో ఆ బ్యాచ్ విద్యార్థులు ఆదివారం దేవరనేని కొత్తపల్లి గ్రామంలో అతడికి రూ.77వేల ఆర్థికసాయం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ బ్యాచ్‌లో ఎవరికి ఎలాంటి ఆపద వచ్చినా వెంటనే ఆదుకుంటున్నట్లు తెలిపారు.

బదిలీపై వెళ్లిన జీపీ కార్యదర్శికి సన్మానం



రాఘవపురంలో బదిలీపై వెళ్లిన ఉద్యోగిని సన్మానిస్తున్న గ్రామస్తులు

తిరుమలగిరి : మండల పరిధి లోని రాఘవపురంలో గ్రామ కార్యదర్శిగా పని చేసి బదిలీపై వెళ్లిన సరళను ఆదివారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామ మాజీ సర్పంచ్ దరావత్ మహేష్ మాట్లాడారు. ఉద్యోగులు పని చేసిన ప్రతి చోట ఉత్తమ సేవలు అందిస్తే ప్రజల నుంచి మంచి గుర్తింపు లభిస్తుందన్నారు.

సూర్యక్షేత్రంలో పూజలు

అర్వపల్లి: జాజిరెడ్డిగూడెం మండలం తిమ్మాపురంలోని అఖండజ్యోతి స్వరూప సూర్యనారాయణస్వామి ద్వాదశ ఆదిత్య క్షేత్రంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెల్లవారుజామున ఉషాపద్మిని ఛాయాసమేత సూర్యనారాయణస్వామిని ప్రత్యేకంగా అలంకరించి అభిషేకాలు జరిపించారు. ఆ తర్వాత యజ్ఞశాలలో మహాసౌరహోమాన్ని నిర్వహించారు. మధ్యాహ్నం అన్నప్రసాద సత్రంలో ఆదిత్య సేవా కేంద్రం ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో క్షేత్ర వ్యవస్థాపకుడు, జనార్దన్‌స్వామి, గణపురం నరేష్, బీరవోలు ఇంద్రారెడ్డి, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.



పూజలు చేస్తున్న భక్తులు

ఊరూరా బోనాల పండుగ



సూర్యాపేట పట్టణంలోని ఊర ముత్యాలమ్మ ఆలయం వద్ద బోనాలతో ప్రదక్షిణలు చేస్తున్న భక్తులు



సూర్యాపేటలో బోనాలతో శివసత్తుల ప్రదర్శన



పెన్‌పహాడ్ : అనాజిపురంలో ముత్యాలమ్మ తల్లికి బోనాలు సమర్పిస్తున్న మహిళలు



కేటీ అన్నారం ఆలయంలో సర్వోత్తమ్‌రెడ్డి, వేణారెడ్డిలను సన్మానిస్తున్న గ్రామస్తులు



సూర్యాపేటలో నైవేద్యం సమర్పిస్తున్న భక్తులు

భానుపురి : సూర్యాపేట జిల్లా కేంద్రంతో పాటు పరిసర ప్రాంతాల్లోని ప్రజలు ఆదివారం బోనాల వేడుకలను ఘనంగా నిర్వహించారు. సూర్యాపేట పట్టణంలో ఊర ముత్యాలమ్మ ఆలయంతో పాటు మార్కెట్‌లోని కోట మైసమ్మ ఆలయం, తిరుమలనగర్‌లోని బేచిరాగ్ మాదారం ముత్యాలమ్మ అమ్మవారి ఆలయాల్లో బోనాల వేడుకలను వైభవంగా చేపట్టారు. ఆయా ఆలయాల్లో రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్‌రెడ్డి, ఏఐసీసీ సభ్యుడు రాంరెడ్డి సర్వోత్తంరెడ్డిలు ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఊర ముత్యాలమ్మ ఆలయ కమిటీ అధ్యక్షుడు సారగండ్ల రాములు, 48వ వార్డు కౌన్సిలర్ వెలుగు వెంకన్న, బేచిరాగ్ మాదారం ముత్యాలమ్మ ఆలయ కమిటీ అధ్యక్షుడు మారం వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సూర్యాపేట రూరల్ : మండల పరిధిలోని కేటీ అన్నారం, రాయినిగూడెం, టేకుమట్ల, యండ్లపల్లి, రామారం గ్రామాల్లో ప్రజలు ఆదివారం బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. కేటీ అన్నారంలో రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్‌రెడ్డి, ఏఐసీసీ సభ్యుడు రాంరెడ్డి సర్వోత్తమ్‌రెడ్డి, పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి, కౌన్సిలర్ ఎడ్ల గంగాభవానివీరమల్లుయాదవ్‌లు ముత్యాలమ్మ తల్లికి పూజలు చేశారు. కార్యక్రమంలో నాయకులు చిత్తలూరి కృష్ణ, భీమ్‌రెడ్డి, ఎల్గూరి వెంకటేశం, వీరయ్యగౌడ్, మధు, సత్యనారాయణ, శ్రీనివాసరెడ్డి, శరభాచారి, వెంకటరెడ్డి పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ : అనాజిపురం, దోసపహాడ్, సింగారెడ్డి పాలెం, పొట్లపహాడ్ గ్రామాల్లో బోనాల పండుగను గ్రామస్తులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో మిడిమేలపు దామోదర్‌రెడ్డి, చెన్ను విజయ్‌రెడ్డి, రమణారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, మట్టయ్య, దొంగరి యుగేందర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

చివ్వెంల : మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో ఆదివారం బోనాల పండుగను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. కుడకుడ, బి.చందుపట్ల గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ సభ్యుడు రాంరెడ్డి సరోత్తమ్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు కొప్పుల వేణారెడ్డి, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి : తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంతోపాటు మండలంలోని వివిధ గ్రామాల్లో భక్తులు ఆదివారం బోనాల పండుగను ఘనంగా నిర్వహించుకున్నారు. మండల కేంద్రంలోని ముత్యాలమ్మ తల్లి ఆలయంలో మున్సిపల్ చైర్‌పర్సన్ శాగంటి అనసూయరాములు ప్రత్యేక పూజలు చేశారు.

అర్వపల్లి : కోడూరుతోపాటు తిమ్మాపురం ఎస్సీ కాలనీలో ఆదివారం రాత్రి బోనాల పండుగను ఘనంగా జరుపుకున్నారు. తిమ్మాపురం ఎస్సీ కాలనీలో సూర్యాపేట మాజీ జెడ్పీటీసీ జీడి భిక్షం డప్పు వాయిస్తూ అందరిని ఉత్సాహపరిచారు.

నాగారం : మండల పరిధిలోని వర్ధమానుకోట, పసునూర్, పస్తాల, మామిడిపల్లి, నర్సింహులగూడెం, ఫణిగిరి తదితర గ్రామాల్లో బోనాల పండుగను ప్రజలు ఆదివారం ఘనంగా జరుపుకున్నారు.

ఘనంగా బండ్ల పండుగ

నాగారం : వర్ధమానుకోట గ్రామంలో మారెమ్మ(బండ్ల పండుగ) పండుగను ప్రజలు ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆలయం చుట్టూ ఎడ్లబండ్ల ప్రదర్శన నిర్వహించారు. అమ్మవారికి బోనాలను సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.

మద్దిరాల : మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని చందుపట్ల, పోలుమల్ల, గోరెంట్ల, మామిండ్లమడవ, గుమ్మడవెల్లి గ్రామాల్లో ఆదివారం బోనాల పండుగను వైభవంగా జరుపుకున్నారు.



సూర్యాపేట రూరల్ : రాయినిగూడెంలో..



తిరుమలగిరిలోని ముత్యాలమ్మ ఆలయంలో..



చివ్వెంల : కుడకుడలోని ఆలయంలో పూజలు చేస్తున్న సర్వోత్తమ్ రెడ్డి, కొప్పుల వేణారెడ్డి





సూర్యాపేటలోని ముత్యాలమ్మ ఆలయానికి బోనాలతో వెళ్తున్న మహిళలు



మద్దిరాలలో బోనాలతో వెళ్తున్న మహిళలు



ఆత్మకూర్ (ఎస్) : బొప్పారంలో..



ఆత్మకూర్ (ఎస్) : పాతర్లపహాడ్‌లో..



మద్దిరాల : చందుపట్లలో..



అర్వపల్లి : తిమ్మాపురం ఎస్సీ కాలనీలో బోనాల ఊరేగింపు..



నాగారం : వర్ధమానుకోటలో బోనాల ఊరేగింపు



నాగారం : పస్తాలలో..



తుంగతుర్తిలో బోనాలతో ర్యాలీగా వెళ్తున్న మహిళలు



నాగారం : వర్ధమానుకోటలో బండ్ల ఊరేగింపు..

సమస్యల పరిష్కారంలో ముందంజ



మాట్లాడుతున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నర్సిరెడ్డి

సూర్యాపేటటౌన్ : ఉపాధ్యాయుల దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించడంలో డీటీఎఫ్ ముందంజలో ఉంటుందని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని టీఎస్‌యూటీఎఫ్ కార్యాలయంలో నిర్వహించిన సదస్సులో ఆయన మాట్లాడారు. 1974 ఆగస్టు 10న చారిత్రాత్మక అవసరంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో డీటీఎఫ్ ఏర్పడిందన్నారు. విద్యారంగంలో అనేక సమస్యలను పరిష్కరించడంలో నిక్కచ్చిగా, నిజాయితీగా ప్రాతినిధ్యం వహించిందని చెప్పారు. ప్రభుత్వాలు రాజ్యాంగ లక్ష్యాల కోసం పనిచేసినప్పుడు అందరికీ సమన్యాయం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సీహెచ్.రాములు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.అనిల్ కుమార్, రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ జె.యాకయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు పి.శ్రీనివాసరెడ్డి, కె.అరుణ భారతి, జిల్లా కోశాధికారి జి.వెంకటయ్య, జిల్లా కార్యదర్శులు సీహెచ్ వీరారెడ్డి, బి.పాపిరెడ్డి, ఆడం తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మీనరసింహస్వామి కల్యాణ మహోత్సవం

చివ్వెంల : స్వాతినక్షత్రాన్ని పురస్కరించుకొని ఉండ్రుగొండ గ్రామ శివారులోని శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ఆదివారం స్వామివారి కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేదపండితులు మంత్రోచ్చరణతో భూదేవి, శ్రీదేవి సమేతంగా స్వామివారికి కల్యాణం జరిపించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేసి అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



స్వామివారి కల్యాణం జరిపిస్తున్న వేద పండితులు

ఎట్టకేలకు ‘కళాశాల’ కల సాకారం

- తిరుమలగిరిలో ప్రభుత్వ జూనియర్ కాలేజీ ఏర్పాటుకు జీఓ జారీ
- ఈ విద్యా సంవత్సరంలోనే ప్రారంభం



జూనియర్ కళాశాల కోసం విడుదలైన జీఓ కాపీ



తిరుమలగిరిలో జూనియర్ కళాశాల ఏర్పాటుకు హాస్టల్ భవనాన్ని పరిశీలిస్తున్న జిల్లా ఇంటర్మీడియట్ అధికారి

తిరుమలగిరి : ఎన్నో ఏళ్ల కల.. తిరుమలగిరి మండలంతోపాటు చుట్టు పక్క ప్రాంత ప్రజల ఆకాంక్ష ఎట్టకేలకు నెరవేరుతోంది. తిరుమలగిరిలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటుకు ఈ ఏడాది ఆగస్టు 6న ప్రభుత్వం జీఓ జారీ చేసింది. ఎన్నో ఏళ్ల తరువాత జూనియర్ కాలేజీ ఏర్పాటు కానుండటంతో మండల ప్రజలంతా హర్షం వ్యక్తం చేస్తున్నారు.

1991 నుంచి ఎదురుచూపు..

గతంలో 1991 డిసెంబర్ 19న అప్పటి ఆర్థిక శాఖ మంత్రి సంతోష్‌రెడ్డి, భూగర్భ జల వనరుల శాఖ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి తిరుమలగిరిలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటుకు శంకుస్థాపన చేశారు. అనంతరం ప్రభుత్వాలు మారడంతో జూనియర్ కళాశాల ఏర్పాటు ఈ ప్రాంత ప్రజలకు ఒక కలగానే మారింది. ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి ఎన్నికల సమయంలో హామీగానే మిగిలిపోయింది. ఎన్నికలు వచ్చినప్పుడు ప్రధాన పార్టీ నాయకులు తమను గెలిపిస్తే ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేస్తామని హామీలు ఇవ్వడం, గెలిచిన తరువాత మరిచిపోవడం జరుగుతోంది.

ప్రతి సంవత్సరం వెయ్యి మంది విద్యార్థులు..

తిరుమలగిరి మండలంలోని వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో ప్రతి సంవత్సరం వెయ్యి మంది విద్యార్థులు పదవ తరగతిలో ఉత్తీర్ణత సాధిస్తున్నారు. కానీ ఈ ప్రాంతంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల లేకపోవడంతో వారంతా ఆర్థిక భారమైనప్పటికీ ప్రైవేట్ కళాశాలలకు వెళ్లాల్సి వస్తోంది. కొంతమంది విద్యార్థులు పది తరువాత మధ్యలోనే చదువు మానేస్తున్నారు. మరికొందరు ఇంటర్ విద్య కోసం దూర ప్రాంతాలకు వెళ్తున్నారు.

చివరకు మోక్షం..

2023 ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మందుల సామేల్ తాను గెలిస్తే ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఎన్నికల హామీ మేరకు ఆయన పలుమార్లు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసి కళాశాల ఏర్పాటుకు విజ్ఞప్తి చేశారు. దీంతో సీఎం సానుకూలంగా స్పందించగా.. కళాశాల ఏర్పాటుకు మార్గం సుగమమైంది. రాష్ట్ర ప్రభుత్వం జూనియర్ కళాశాల ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వడంతో కళాశాల నిర్వహణ కోసం ఇటీవల ఎమ్మెల్యే మందుల సామేల్ ఇంటర్మీడియట్ అధికారులతో కలిసి మండల కేంద్రంలోని ఎస్టీ బాలికల, బీసీ బాలుర హాస్టల్స్ గదులను పరిశీలించారు. ఈ విద్యా సంవత్సరం నుంచే తరగతులు ప్రారంభం కానున్నాయి.

ఇన్నాళ్లూ విద్యార్థులు ఇబ్బందులు పడ్డారు



తిరుమలగిరిలో ప్రభుత్వ జూనియర్ కళాశాల లేకపోవడంతో విద్యార్థులు ఇన్నాళ్లు ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సి వచ్చేది. దీంతో వారిపై ఆర్థిక భారం పడేది. ఎట్టకేలకు ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు కావడం సంతోషకరం. కాలేజీ ఏర్పాటుకు కృషి చేసిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు.

- సంకెపల్లి కొండల్‌రెడ్డి, తిరుమలగిరి

ఈ ప్రాంత ప్రజల కల నెరవేరింది



ఎన్నో సంవత్సరాలుగా ఎదురు చూస్తున్న ఈ ప్రాంత ప్రజల ఆకాంక్ష నెరవేరుతోంది. తిరుమలగిరిలో జూనియర్ కళాశాల ఏర్పాటు కాబోతుంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ వంద శాతం నెరవేరుస్తోంది. విద్యకు అధిక ప్రాధాన్యం ఇస్తోంది.

- మందుల సామేల్, ఎమ్మెల్యే, తుంగతుర్తి

కేజీబీవీ దారిని కమ్మేసిన ముళ్లపొదలు



కేజీబీవీకి వెళ్లే సీసీ రోడ్డు వెంట దట్టంగా పెరిగిన కంపచెట్లు

అర్వపల్లి : అర్వపల్లి శివారులో సూర్యాపేట–జనగామ జాతీయ రహదారి వెంట జెడ్పీహెచ్‌ఎస్ పక్కనే ఉన్న కస్తూరిబాగాంధీ బాలికల విద్యాలయం దారిని కంపచెట్లు అల్లుకున్నాయి. హైవే నుంచి జెడ్పీహెచ్‌ఎస్ ఆవరణ మీదుగా కేజీబీవీకి సుమారు 100 మీటర్ల దూరం ఉంటుంది. ఇందులో 50మీటర్ల పొడవునా సీసీ రోడ్డు వెంట ముళ్లపొదలు పెరిగి రాకపోకలకు ఇబ్బందిగా మారింది. ఈ కేజీబీవీలో 200మంది బాలికలు విద్యనభ్యసిస్తుంటారు. ప్రతి రోజు విద్యాలయానికి పిల్లల తల్లిదండ్రులు, సీఆర్టీలు, సిబ్బంది రాకపోకలు సాగిస్తుంటారు. ముళ్లపొదలతో దారి నిండిపోయినందున విషపురుగులు ఎప్పుడు వచ్చి ఏ ప్రమాదం జరుగుతుందోనని బాలికలు భయాందోళన చెందుతున్నారు. దారి వెంట ముళ్లపొదలను తొలగించి శుభ్రం చేసి రాకపోకలకు ఇబ్బంది లేకుండా చూడాలని కోరుతున్నారు.

తీజ్ ఉత్సవాలు ప్రారంభం

చివ్వెంల : మండల పరిధిలోని సూర్యానాయక్ తండాలో ఆదివారం గిరిజనులు తీజ్ ఉత్సవాలను ప్రారంభించారు. మొదటి రోజు తమ ఇష్టదైవం సంత్ సేవాలాల్ మహారాజ్‌కు భోగ్ భండార్ పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లంబాడీ విద్యార్థి సేనా రాష్ట్ర అధ్యక్షుడు ధరావత్ బాలునాయక్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ధరావత్ వీరన్ననాయక్, లాలునాయక్, సుధాకర్ నాయక్, కుర్వానాయక్, బద్రు, రామోజీ, చందు, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



పూజా కార్యక్రమంలో పాల్గొన్న గిరిజనులు